సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way



మన చౌరాస్తా దినపత్రికను ఆదరిస్తున్న పాఠకులు, వీక్షకులు.. ప్రకటన కర్తలు వారి బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు..

విజయ దశమి

## శుభాకాంక్షలు

గమనిక : దసరా పర్వదినం సందర్భంగా 'మన చౌరాస్తా' కార్యాలయానికి నేడు సెలవు. శుక్రవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం శనివారం..

సంపుటి : 02 | సంచిక : 136 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | గురువారం, 02 అక్టోబర్ 2025 | పేజీలు : 4












# మల్లన్న ఆలయంలో త్రిరాత్రోత్సవాలు

**కొమరవెల్లి, మన చౌరాస్తా :** మల్లికార్జునస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న త్రిరాత్రోత్సవాలలో భాగంగా మూడవరోజు గణపతి పూజతో ప్రారంభం చేసి మంటపదేవత ఆరాధన అమ్మవారికి విశేష పూజలు చేశారు. అనంతరం మహాగణపతి లక్ష్మీ గణపతి మంటప దేవత హవనం, మహాకాళి మహాలక్ష్మి, మహా సరస్వతి హోమం తదనంతరం జయాది హోమం బలిహరణ మహా పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారికి విశేషద్రవ్య సమర్పణ, కుమారి పూజ సువాసినీ పూజ రాజోపచారాలు మహా మంగళహారతి మహా మంత్రపుష్ప సమర్పణ తదనంతరం వచ్చిన భక్తులకి తీర్థప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో స్థానాచార్యులు మల్లయ్య స్వామి, ప్రధాన అర్చకులు మహాదేవ మల్లికార్జున్, ఆలయ ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీరాములు, శ్రీనివాస్ రెడ్డి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.











# స్టేషన్‌ఘన్‌పూర్ అభివృద్ధికి రూ.50 కోట్లు

- **మారనున్న మున్సిపాలిటీ రూపురేఖలు**
- **కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ, మన చౌరాస్తా :** రానున్న రోజుల్లో స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ రూపురేఖలు మారనున్నాయని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిన నేపథ్యంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా బుధవారం సంబంధిత అధికారులతో కలెక్టరెట్ లో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఘనపూర్ మున్సిపాలిటీ కార్యాలయ భవనం, టౌన్ హాల్, ఇంటిగ్రెటెడ్ మార్కెట్, సెంట్రల్ లైట్, సిసి రోడ్లు, డ్రైన్లు, వైకుంఠ దామం, జంక్షన్ అభివృద్ధి పనులు, రోడ్డు వెడల్పు వంటి పనులకు రూ.50 కోట్ల నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఈ క్రమంలో అభివృద్ధి పనులకు సంబంధించిన అంచనాలను తొందరగా తయారు చేయాలని రెవిన్యూ, మున్సిపల్, ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డ్రైనిజీ వ్యవస్థ పునరనిర్మాణం,తాగు నీరు, సెంట్రల్ లైటింగ్ పనులను అంచనా వేసి టెండర్ ప్రక్రియ త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించి సంబంధిత అధికారులను సంప్రదించి పూర్తి వివరాలు గల నివేదికను త్వరగా సమర్పించాలని ఘనపూర్ తహసీల్దార్ ని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీఓ లు గోపిరామ్,డి.ఎస్.వెంకన్న, స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, తహశీల్దార్ వెంకటేశ్వర్లు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.






















# ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

- **రెండు విడతలుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికలు**
- **కలెక్టర్ రిజ్వాన్ బాషా**



**జనగామ, మన చౌరాస్తా :** స్థానిక సంస్థల ఎన్నికలకు అన్ని పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు, సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికలపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో, సంబంధిత నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈనెల ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికలకు ఈనెల 29న షెడ్యూల్ ప్రకటించినందున ఎంపీటీసీ జడ్పిటిసి మొదటి విడత పోలింగ్ 23వ తేదీన, రెండవ విడత పోలింగ్ 27వ తేదీన నిర్వహించనున్నామన్నారు. ఓట్ల లెక్కింపు నవంబర్, 11 వ తారీకు ఉంటుందన్నారు. అలాగే గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలుగా ఉందని, జనగామ జిల్లాలో రెండు, మూడు విడత లు మాత్రమే నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రెండో విడత పోలింగ్ నవంబర్ 4వ తేదీ న, మూడో విడత నవంబర్ 8వ తేదీన పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా విడతల ప్రకారంగా పోలింగ్ నిర్వహించిన రోజునే ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. జిల్లాలోని 12 మండలాలలో ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తున్నందున గ్రామీణ ప్రాంతాలలోనే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉంటుందన్నారు. జనగామ, స్టేషన్ఘన్పూర్ మున్సిపాలిటీలలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉండదన్నారు. జడ్పిటిసి 12 మండలాలలో 12 స్థానాలు కాగా, ఎంపీటీసీ 134 స్థానాలకు గాను 783 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మొదటి విడత 6 మండలాలైన దేవరుప్పల, పాలకుర్తి, కొడకండ్ల, లింగాల ఘనపూర్, చిల్పూర్, ఘన్పూర్ స్టేషన్ లలో 70 ఎంపీటీసీ స్థానాలకు 417 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. రెండవ విడతలో 6 మండలాలైన బచ్చన్నపేట జనగామ నర్మెట్ట తరిగొప్పుల రఘునాథపల్లి జాఫర్గడ్ మండలాలకు 64 ఎంపీటీసీ స్థానాలకు గాను 366 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా నవంబర్ 4వ తేదీన నిర్వహించే పోలింగ్ కు 6 మండలాలైన దేవరుప్పల పాలకుర్తి కొడకండ్ల లింగాల గణపూర్ చిల్పూర్ ఘన్పూర్ స్టేషన్ లలోని 144 గ్రామపంచాయతీలోని 1310 వార్డులకు, అదేవిధంగా నవంబర్ 8వ తేదీన పోలింగ్ నిర్వహించే ఆరు మండలాలైన బచ్చన్నపేట, జనగామ, నర్మెట్ట, తరిగొప్పుల, రఘునాథపల్లి, జాఫర్గడ్ మండలాలలోని 136 గ్రామపంచాయతీలోని 1224 వార్డులకు పోలింగ్ జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 4,01,496 ఓటర్లు ఉన్నారని అందులో మహిళలు 2,02,963 ఓటర్లు ఉండగా పురుషులు 1,98,525 ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రతి మండలానికి ఎఫ్.ఎస్. టి. బృందం ఏర్పాటు, జోనల్ అధికారులుగా 41 మందిని నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో నాలుగు లక్షల 83 వేల 231 బ్యాలెట్ పేపర్లు అవసరం ఉండగా ఐదు లక్షల 756 బ్యాలెట్ పేపర్లు ఉన్నాయన్నారు. బ్యాలెట్ బాక్సులు ఉన్నాయని సిబ్బంది కి ఎన్నికల విధులు కేటాయించడం జరిగిందని ఎన్నికల నిర్వహణకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. సమావేశాల నిర్వహణ కొరకు, ఎన్నికల ప్రచార సామాగ్రి ముద్రణ, ర్యాలీల నిర్వహణ కొరకు ముందస్తు అనుమతి పొందాలన్నారు. పోలింగ్ నిర్వహణలో పాల్గొనే వివిధ పార్టీల ఏజెంట్ లు గుర్తింపు కార్డులు పొందాలన్నారు. ఎన్నికలను సజావుగా జరిగేందుకు వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలన్నారు. ఈ అఖిలపక్ష పార్టీ ప్రతినిధుల సమావేశంలో ప్రతినిధులు కాంగ్రెస్ బృంగి భాస్కర్, బి.ఆర్.ఎస్. రావెల రవి, సిపిఎం జోగు ప్రకాష్, బి .ఎస్ .పి తాండ్ర అఖిల్, బి.జె.పి. జగదీష్, జడ్పీ డిప్యూటీ సీఈవో సరిత, జిల్లా పంచాయతీ అధికారిణి స్వరూప, ఎన్నికల నోడల్ అధికారులు విక్రమ్ కుమార్, చంద్రశేఖర్, వెంకటరెడ్డి,రఘు, కలెక్టర్ కార్యాలయ ఏవో శ్రీకాంత్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


